విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా...

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : ప్రశాంత ఎన్నికల లక్ష్యంగా జిల్లాలో అక్రమ రవాణాను నిరోధించే లక్ష్యంతో చెక్ పోస్ట వద్ద పటిష్ట నిఘాను ఏర్పాటు చేయాలని కృష్ణాజిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. బుధవారం గన్నవరం మండల పరిధిలోని కేసరపల్లి, బాపులపాడు మండల పరిధిలోని బొమ్మలూరు చెక్ పోస్ట్ జిల్లా ఎస్పీ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రజలను ప్రలోభాలకు గురి చేసేటువంటి నగదు, విలువైన వస్తువులు, అక్రమ మద్యం, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల రవాణాను నిరోధించడంలో భాగంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పనికి చేయాలని సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్ట్ లను కట్టుదిట్టం చేసి ఎక్కడ ఎక్కడ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, సరైన అనుమతి పత్రాలు, రసీదులు లేకుండా తరలిస్తున్న నగదును, విలువైన ఆభరణాలను, మద్యం బాటిల్లను, ఇతరత్రా వస్తువులను సీజ్ చేసి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల తనిఖీ విషయంలో రాజీ పడవద్దని ప్రశాంత వాతావరణంలో, ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకొని ఎలాంటి ప్రలోభాలకు గురికానివ్వకుండా చూడడమే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కి సంబంధించి నమోదు చేస్తున్న రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.

మోదుమూడి రామారావుని కలిసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ మతిన్

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఇండియా కూటమిలో భాగంగా మచిలీపట్నం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అబ్దుల్ మతిన్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా పొత్తులో భాగంగా సీపీఐ సీనియర్ నాయకులు మోదు మూడి రామారావుని మర్యాదపూర్వకంగా అబ్దుల్ మతిన్ ఆయన నివాసంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి తరపున పొత్తులో భాగంగా నిలబెట్టుకున్న అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని, 10 సంవత్సరాల నుంచి కేంద్రంలోని మోడీ చేస్తున్న అరాచక పాలన కు స్వస్తి పలకాల్సిన అవశ్యత కూడా ప్రజానీకం పై ఉన్నదని వారు అన్నారు. మచిలీపట్నంలో సిపిఐ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు ని మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు అభ్యర్థిస్తు నట్లు ఇండియ కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ మతీన్ తెలిపారు. కోక ఫణి భూషణ్ నల్లబోలు కుమారి, రజియా సుల్తానా, శామ్యూల్, హైదర్ తదితరులు రామారావును కలిసిన వారిలో ఉన్నారు.

మీ భద్రతకు మాదే బాధ్యత

విశాలాంధ్ర-అవనిగడ్డ : సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని మీ భద్రతకు పూర్తి భాద్యత కల్పిస్తామని డీఎస్పీ మురళీధర్ అన్నారు. కేంద్ర పోలీస్ బలగాలతో మంగళవారం రాత్రి అవనిగడ్డ ప్రధాన వీధుల్లో కవాత్ నిర్వహించి వంతెన సెంటర్‌లో నియోజకవర్గ ఓటర్లను ఉద్దేశించి డిఎస్పీ మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరి ఓటు వారు సక్రమంగా వినియోగించుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అవసరమైనప్పుడు కేంద్ర పోలీస్ బలగాలు అందుబాటులోనే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ త్రినాథ్, ఎస్.ఐ రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల కోసం వృద్ధుల పాట్లు

- -ఉదయం నుంచి సచివాలయాల వద్ద పడిగాపులు
- -10 గంటలైనా తెరుచుకొని సచివాలయాలు
- -దివ్యాంగులు సైతం పరుగులు
- -నగదు కోసం బ్యాంకులకు సిబ్బంది
- -ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోని అధికారులు
- -ఉసూరుమంటూ వెనుదిరిగిన లబ్ధిదారులు

చల్లపల్లిలో ఎండకు నీరసించి పడుకున్న వృద్ధుడు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బుధవారం ఉదయం నుంచి పంపిణీలు ప్రారంభించాల్సిన సామాజిక పెన్షన్లుకు కొన్ని సచివాలయాలలో డబ్బులు రాక సకాలంలో ప్రారంభించలేదు. మండలంలో యూనియన్ బ్యాంకు పరిధిలోగల సచివాలయాలలో సకాలంలో పెన్షన్ డబ్బులు సకాలంలో పడకపోవడంతో ఆయా సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు ఆ బ్యాంకుల్లోనేపడిగాపులు పడ్డారు. వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు కూడా ఆథరైజేషన్ ఉత్తర్వులు ఎండిఓ బుధవారం ఉదయం అందించినట్లు సమాచారం. కొన్ని సచివాలయాలకు మూడు వంతులకుపైగా డబ్బులు పట్టడంతో పంపిణీలు ప్రారంభించారు. దీనిలో భాగంగానే మొవ్వ-1 సచివాలయంలో 14 లక్షల28 వేలకు 13 లక్షల 77 వేల రూపాయలు జమ పడటంతో పంచాయతీ కార్యదర్శి కల్లేపల్లి సోమేశ్వరరావు పర్యవేక్షణలో ఇన్చార్జి వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్గా వ్యవహరిస్తున్న జే నాగచంద్రిక పంపిణీలు ప్రారంభించారు. అలాగే మొవ్వ-2 సచివాలయంలో 11:70 లక్షల లకు 11:45 లక్షలు విడుదలైనాయి. ఈ విధంగా అంచలంచలుగా పలు సచివాలయాలలోమూడో తారీఖున విడుదల కావడంతో కొన్ని సచివాలయాల్లో సకాలంలో డబ్బులు పంపిణీ చేయలేకపోయారు. సమాచారం తెలియక వచ్చిన దూర ప్రాంతాల నుంచి కూడా వచ్చిన లబ్ధిదారులు ఎండ వేడిమి భరాయిస్తూవెనక్కి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి సంభవించింది.

సచివాలయాల దగ్గర పడిగాపులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమ వ్యాప్తంగా సచివాలయాల వద్ద పెంక్షన్ దారులు పడిగాపులు కాస్తున్నారు. ఉదయం 7 గంటలకు ఫెంక్షన్ దారులు సచివాలయాలకు చేరుకోవడంతో సచివాలయ సిబ్బంది బ్యాంక్‌ల నుండి నగదు తెచ్చేందుకు సమయం పడుతుందని సచివాలయ సిబ్బంది ఫెంక్షన్‌దారులకు తెలిపి మధ్యాహ్నం తరువాత రావాలని ఫెంక్షన్‌దారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 3 వ తేది నుండి సచివాలయాల వద్ద ఫెంక్షన్ దారులకు ఫెంక్షన్ అందచేస్తామని సూచించడంతో బుధవారం ఉదయమే సచివాలయాలకు ఫెంక్షన్ దారులు బారులు తీరారు. సచివాలయ సిబ్బంది మధ్యాహ్నం తరువాత రావాలని సూచించడంతో పెరుగుతున్న ఎండలకు బయపడిన ఫెంక్షన్ దారులు 3 గంటల నుండి పెద్ద ఎత్తున చేరుకున్నారు. మండలంలో మొత్తం 6,099 మంది ఫెంక్షన్‌దారులు ఉండగా మండల పరిధిలోని పులిగడ్డ సచివాలయ పరిధిలో మొత్తం 681 మందికి గానూ 661 సామాజిక ఫెంక్షన్లు, 20 అభయాస్తం ఫెంక్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా, 6 గంటలు అయినప్పటికి సచివాలయ సిబ్బంది బ్యాంక్‌ల నుండి నగదు రాకపోవడంతో ఫెంక్షన్ల పంపిణీ ప్రారంభించలేదు. ఈ సచివాలయ పరిధిలో మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామం కూడా ఉండటంతో పులిగడ్డ సచివాలయానికి చేరుకోవాలంటే 5 కి.మీటర్లు నానా అవస్థలు పడి చేరుకోవాల్సి వచ్చిందని ఆ ప్రాంత ఫెంక్షన్ దారులు పేర్కొన్నారు. మిగిలిని వారిని మాత్రమే గ్రామ వార్డు సచివాలయాల్లో పంపిణీ చేయాల్సి ఉండగా వృద్ధులు, వికలాంగులు సైతం సచివాలయాలకు ఫెంక్షన్ల కోసం తరలివచ్చారు.

చల్లపల్లిలో మధ్యాహ్నం నుంచి ఫించన్ల పంపిణీ

చల్లపల్లిలో ఫించన్ల పంపిణీ బుధవారం మధ్యాహ్నం నుంచీ ప్రారంభమైంది. సచివాలయాల దగ్గర షామియానాలు ఏర్పాటుచేసి తాగునీటి సౌకర్యం కల్పించారు. మండల కేంద్రమైన చల్లపల్లిలో తొలిరోజు నాలుగు సచివాలయాలకు సంబంధించి రాత్రి ఏడు గంటల వరకు ఫించన్లు అందచేశారు. చల్లపల్లిలో 2126 ఫించన్లకు గాను తొలిరోజే 1130 (53శాతం) ఫించన్లు పంపిణీ చేశారు. స్థానిక ఎస్టీ కాలనీకి చెందిన పొన్న సుబ్బారావు ఉదయం ఎండలో ఫించన్ కోసం సచివాలయానికి బయలుదేరాడు. ఫించన్లు ఉదయం ఇవ్వరు మధ్యాహ్నం నుంచీ ఇస్తారని ఇంటివద్ద చెబుతున్నా వినకుండా ఎండలో బయలుదేరిన వృద్ధుడు మార్గమధ్యలో నడవలేని స్థితిలో స్పృహతప్పి రోడ్డుపక్కనే ఇంటి అరుగుపై పడుకున్నాడు. స్థానికులు 108 అంబులెన్స్కు సమాచారం అందించగా, విషయం తెలుసుకున్న వైసీపీ నేతలు అక్కడకు చేరుకుని అంబులెన్స్లో ఎక్కించి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అధికారులు ఆసుపత్రికి వెళ్లి సుబ్బారావుకు ఫించన్ అందచేశారు. స్పృహ తప్పిన వృద్ధుడు సుబ్బారావు టిఫిన్ తినకుండా ఉండటంతోపాటు కల్లు తాగి ఉన్నట్లు సమాచారం.

రక్తహీనత రహిత జిల్లాగా లక్ష్యసాధన చేయాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయ సమావేశ మందిరం నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. గీతా బాయి అధ్యక్షతన జిల్లాలోని అన్ని పట్టణ మరియు గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బందితో వారి నెలవారి ప్రగతి నివేదికలపై సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ సమీక్ష సమావేశంలో రాబోయే సంవత్సర కాలంలో సాధించవలసిన లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రారంభం నుండే నూరు శాతం లక్ష్య సాధన కొరకు కృషి చేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించినారు .ముఖ్యంగా జిల్లాలో మాతృ మరణాలను, శిశు మరణాలను పూర్తిస్థాయిలో తగ్గించవలసినదిగా ఆదేశించినారు. గర్భవతుల ను 12 వారాల లోపుగా నమోదు చేసి వారికి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు మరియు వైద్య సేవలు, కౌమారదశ పిల్లల్లో రక్తహీనత నివారణ కొరకు ఎర్ర మాత్రలు పంపిణీ నిర్వహించవలసిందిగా ఆదేశించినారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేటు నర్సింగ్ హోమ్ ను మరియు పని చేసే సిబ్బందిని తప్పనిసరిగా హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రీలో నమోదు చేయవలసిందిగా కోరినారు. ముఖ్యంగా వ్యాధి నిరోధక టీకాలను కొరకు ఏర్పాటుచేసిన సెషన్స్ ను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి గర్భవతులకు ,చంటి బిడ్డలకు తప్పనిసరిగా ఇవ్వవలసిన వ్యాధి నిరోధక శాఖలను సకాలంలో ఇప్పించవలసిందిగా కోరినారు. ఎం ఆర్1 ఎం ఆర్2 టీకాలను అర్హులైన పిల్లలందరికీ వేయించాలి . రాబోయే మూడు నెలల కాలంలోవేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది ప్రజలలో వడదెబ్బ దాని యొక్క పర్యావసానాలపై అవగాహన కల్పించి వారు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలను తెలియజేయవలెను. ప్రతి ఆరోగ్య కేంద్రం నందు, ఉపకేంద్రం నందు క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది వద్ద ఓ ఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకొని అవసరమైన వారికి పంపిణీ చేయవలసిందిగా కోరినారు. జిల్లాలో జరగబోయే ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద మరియు పోలింగ్ స్టేషన్లో వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన వారికి ప్రథమ చికిత్స అందించవలసినదిగా ఆదేశించినారు. జిల్లాలో నమోదు చేసిన గర్భవతులందరకు జే యస్ వై కార్యక్రమం ద్వారా ఆర్థిక వెసులుబాటును కల్పించవలసినదిగా కోరినారు. సంస్థ గత కాన్పులు అయిన వారికి ఆసరా కార్యక్రమం ద్వారా ఆర్థిక లబ్ధి వన గూడేట్లు చూడవలసినదిగా కోరినారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా నిర్వహించే క్యాంపు లలో సిబ్బంది సమొహముగా పాల్గొని ఆ ప్రాంతంలోని ప్రజలందరూ అవగాహన కల్పించి వైద్య సేవలను అందించవలసినదిగా ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సీతాకుమారి ,జిల్లా మలేరియా అధికారి బి రామారావు, జిల్లా ఫ్యామిలీ డాక్టర్ నోడల్ అధికారి డాక్టర్ విజయభారతి, వైద్యాధికారి నాగ భవాని ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి చెరువులన్నీ నింపాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం: ఈనెల 4 వ తేదీ నుండి కాలువలకు నీరు విడుదల చేస్తున్నారని, జిల్లాలో తాగునీటి చెరువులన్నీ నింపడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ తమ ఛాంబర్ లో ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితి, వేసవిలో ఎండ తీవ్రత వడగాల్పులు తీసుకుంటున్న చర్యలు గురించి సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జల వనరుల శాఖ ద్వారా ప్రకాశం బ్యారేజీ నుండి కాలువలకు నీరు విడుదల చేస్తున్నారని అన్నారు. కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారని అన్నారు. కావున కాలువల ద్వారా వచ్చే నీటిని తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న కాలువ శివారు ప్రాంతాలకు చేరేలా జాగ్రత్తలు తీసుకోవాలని, చేపల చెరువులకు, తాగునీటేతర అవసరాలకు మళ్లించకుండా చూడాలని, ఇందుకోసం కాలువలపై రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పోలీస్ సిబ్బందితో పహారా బృందాలను ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న కాలువ శివారు ప్రాంతాలైన కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన మండలాల్లో తాగునీటి చెరువులు నింపుటకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఇరిగేషన్ శాఖ షెడ్యూల్ ప్రకారం కాలువలపై పహారా బృందాలు పర్యటించి, తాగునీటి మళ్లింపు అరికట్టాలన్నారు. ముఖ్యంగా రాత్రుళ్ళు పహారా తప్పనిసరిగా ఉండాలన్నారు. తాగునీటి చెరువులు నింపే కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం పద్మావతికి సూచించారు. ఏప్రిల్, మే మాసాల్లో ఎండ తీవ్రత, వడగాల్పులు అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసే సూచనలు పాటించాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి లో ప్రజానీకం తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి మైక్ ద్వారా తగిన ప్రచారం కల్పించాలన్నారు. రేపు అనగా గురువారం ఉదయం ఈ అంశాలన్నింటిపై టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తామని, ఆయా శాఖల వారి చేపట్టిన చర్య నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, ఇరిగేషన్ ఎస్ ఇ టి జే హెచ్ ప్రసాద్ బాబు, డ్వామా పి.డి జీవి సూర్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ వెంకటరమణ, డిపిఓ నాగేశ్వర నాయక్, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌గా కెయూ : వీసీ

విశాలాంధ్రబ్యూరో, మచిలీపట్నం : కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యం తో ఎన్ ఎస్ ఎస్ విభాగం పని చేయాలని ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పిలుపునిచ్చారు. ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యములో నిర్వహించిన షాహిద్ దివస్ కార్యక్రమంలోపాల్గొని ప్రసంగించిన ఆయన విశ్వవిద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా వుంచడానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కోరారు. చేసేపనిలో నిబద్ధత వున్నప్పుడే లక్ష్యాన్ని సాధించవచ్చు అని కృష్ణా విశ్వవిద్యాలయం సముద్ర తీర ప్రాంతంలో వున్నందున మత్స్యకార మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 750 విశ్వవిద్యాలయాలు వుంటే కేవలం 10 విశ్వవిద్యాలయాలలో మాత్రమే షాహిద్ దీవస్ కార్యక్రమం నిర్వహించడానికి అవకాశం ఉందని, అందులో కృష్ణా విశ్వవిద్యాలయం ఒకటి కావడం గర్వకారణమన్నారు. మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఎన్ సి సి అధికారి డా రామశేఖర్ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా స్వరూపా. డా రవి, డా శేషా రెడ్డి, డా శాంతి కృపా, డా సుజయ్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి నిర్వహించిన స్వచ్ క్యాంపస్ కార్యక్రమంలో ఉపకులపతి, రిజిస్ట్రార్ లు పాల్గొని విద్యార్థుల లో ఉత్సాహం నింపారు.

మద్యం పట్టివేత

విశాలాంధ్ర-కృత్తివెన్ను: అక్రమంగా మద్యం నిల్వచేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు స్థానిక ఎస్సై కే నాగరాజు బుధవారం తెలిపారు. నిడమర్రు గ్రామ పంచాయతీ పోడు గ్రామానికి చెందిన బొర్రా వీర వెంకట నాగులు అక్రమంగా మద్యం నిల్వ చేసినట్లు సమాచారం తెలుసుకుని దాడులు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో 105 క్వార్టర్ మందు బాటిలను స్వాధీనం చేసికునట్లు తెలిపారు. వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలినట్లు పేర్కొన్నారు.

పింఛన్ల పంపిణీ పరిశీలించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పింఛన్లు పంపిణీ చేసే విధానంలో మండలంలోని 4,632 పింఛన్లు ఉండగా వాటిలో 50% పైబడి బుధవారం పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించినట్లు ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ వరకు సిబ్బంది రెండు కేటగిరీలుగా ఏర్పడి దివ్యాంగులకు, వ్యాధిగ్రస్తులకు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు మిగతా వారికి గ్రామ సచివాలయం వద్ద ఉదయం గం9:00ల నుండి రాత్రి గం7:00ల వరకు పింఛన్లు ఇవ్వనున్నట్లు ఎంపీడీవో వివరించారు.

అంగన్వాడీ కేంద్రాలకు నేటి నుంచే ఒంటిపూట బడులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు గురువారం నుంచి ఒంటిపూట బడులు కొనసాగుతాయని సిడిపిఓ పి భానుమతి పేర్కొన్నారు. పిల్లలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయని, సిబ్బంది మాత్రం మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటారని వెల్లడించారు.. ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాలలో 1500 మందికి పైగా ప్రీస్కూల్ పిల్లలు ఉండగా మాత్రం 620 మంది ఉన్నారు. వీరందరికీ మే నెల 31 వ తారీకు వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని పేర్కొన్నారు. అలాగే మే ఒకటవ తారీకు నుంచి 15వ తారీకు వరకు కార్యకర్తలకు, మే 16 నుంచి 31 వ తారీకు వరకు ఆయాలకు సెలవులు ఉంటాయని వెల్లడించారు. ఈమెతోపాటు సూపర్వైజర్లు ఏనుగు పుణ్యవతి, అబ్దుల్ సలీమున్నీసా, ఏఎస్ కళ్యాణి పాల్గొన్నారు.

పింఛను దారులపై రాజకీయాలు దారుణం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ఎన్నికల పోరులో ఎదుర్కోవాల్సిన రాజకీయనాయకులు మూలనున్న ముసలి వారి మీద తమ ప్రతాపం చూపటం ఎంతవరకు న్యాయమో మీరే చెప్పాలంటూ వృద్ధులు ,వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నరు .మండలంలోని అన్ని సచివాలయాల వద్ద బుధవారం ఉదయం నుండి ఫింఛనుదారులు ఫించన్ డబ్బుల కోసం సాయంత్రం వరకు ఎదురుచూస్తూనే ఉన్నారు .ఉదయం నుండి భోజనం లేక సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన మంచినీటిని త్రాగి కూర్చునివున్నామని ,ఇంతవరకు మాకు ఫించను డబ్బులు ఇవ్వలేదని కన్నీరుపెట్టుకుంటున్నారు .గతంలో ఇటువంటి నరకాన్ని అనుభవించామని ,మరల ఇప్పుడు అనుభవిస్తున్నామని విలపిస్తున్నారు .మీ రాజకీయ ప్రతాపాలు మా లాంటి వృద్ధులపై చూపించడం సరికాదన్నారు .మమ్మల్ని ఏడిపించి మీరు సాధించేది ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

సెల్‌తో కాలక్షేపం చేస్తున్న టీచర్-నిలదీసిన ప్రజలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం అవురుపూడి గ్రామంలోని దళితవాడ(ఏ ఏ) పాఠశాల ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా సెల్ తోకాల క్షేపంచేస్తూ సమయం గడిపేస్తున్నాడని కొంతమంది గ్రామస్తులు బుధవారం వాట్సాప్ మెసేజ్ ల ద్వారాఅధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. నారగం నగేష్ ఈ విషయాన్ని స్థానిక విలేకరులకు మెసేజ్ ద్వారా తెలిపారు. తమ్ము నాగరాజు అనే మాస్టారు బయట నుంచిరోజు వస్తూ ఉన్న ఇద్దరు విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా వాట్సాప్ చాటింగ్ చేస్తూ కాలక్షేపం చేస్తారని వెల్లడించారు. ఇదిలా ఉండగా బుధవారం ఒక అడుగు ముందుకేసి పాఠశాలలోని ఒక విద్యార్థిని కిలోమీటరుకుపైగాదూరం గల అవురుపూడి రెగ్యులర్ పాఠశాలలోనుంచి మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాతమండుటెండలో కోడిగుడ్లు తెప్పించడం పై తల్లిదండ్రులు, గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారని వివరిస్తూ దీనిపై తగు చర్య తీసుకోవాల్సిందిగా గ్రామస్తుల తరపున నారగంనగేష్ కోరారు కాగా దీనిపై మండల విద్యాశాఖ అధికారి-1 ఎస్ శివశంకరరావు, మండల విద్యాశాఖ అధికారిబి2 కే శ్రీలక్ష్మి లను ఫోన్లో వివరణ కోరగాఆఉపాధ్యాయునిపై కోడిగుడ్లు తెచ్చే విద్యార్థి ఫోటోలతో సహా ఫిర్యాదు అందినట్లు పేర్కొన్నారు. ఆ దళితవాడలో కేవలంఇద్దరు పిల్లలతోనే పాఠశాల నడుస్తోందని అతని దగ్గర లిఖితపూర్వకంగా వివరణ తీసుకొని తగు చర్యలు చేపట్టగలమని పేర్కొన్నారు. కాగా ఇద్దరు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు, ఒక ఆయా, వంట ఏజెన్సీ కొనసాగటం గమనార్హం!!

అడ్డగోలు ఆక్రమణలు!... పట్టించుకోని అధికారులు!!

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్టణం : కృష్ణాజిల్లా కృతివెన్ను మండలం చినగొల్లపాలెం గ్రామంలోని సుమారు 140 యకరాల భూ వివాదం చిలికిచిలికి గాలివానలా మారి ంది. ఈఘర్షణకు సంబందించిన వివరాలను పరిశీలిస్తే చినగొల్లపాలెం గ్రామానికి చెందిన ఏలూరి నరసింహాస్వామి కి ఐదుగురు సంతానం. వీరి రెండవ కుమారుడు అయిన జనార్ధనరావు, జగ్గయ్య ల భూమి ప్రస్తుతం వివాదంలో చిక్కుకుంది. దాదాపు 1910వ సంవత్సరం నుండి ఇప్పటివరకు వీరి భూమికి సంబంధించిన అన్ని పత్రాలు సజావుగా ఉన్నప్పటికీ కొంత భూమి నకిలి రిజిస్ట్రేషన్ పేరిట అన్యాక్రాంతం అయ్యిందని ఆవేదన చెందారు. వాస్తవానికి పెదనాన్న కుటుంబంలో వారసులు ఉన్నప్పటికీ వారికి ఎవరూ సంతానం లేరని చూపించి మూడవ వారసుని పిల్లల్లో ఒకరైన వ్యక్తి తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని దాని వలన అసలు వారసులు పూర్తి ఆస్తి నష్టపోయారని అన్నారు. ఈవిషయంలో బంటుమిల్లి రిజిస్టర్ కార్యాలయంలో ఒక వ్యక్తి చక్రం తిప్పి అసలు హక్కుదారులకు భూమిని అందకుండా చేసి నకిలి వ్యక్తికి అప్పనంగా అప్పజేప్పేందుకు యోచిస్తున్నారని బాదితులు దుయ్యబట్టారు. కుటుంబ సబ్యుల నిర్ధారణ పత్రాలు చూడకుండా ఒకే భూమిపై రెండు మూడు రిజిస్ట్రేషన్ లు చేస్తున్నారని దానివలన నిజమైన హక్కుదారులు వారి ఆస్తి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అభిప్రాయ పడ్డారు. ఏలూరు నరసింహస్వామి సంతానంలోని రెండవ మూడవ సంతానానికి చెందిన పిల్లల పేర్లు ఒకేలా ఉండటం వలన తికమక చేసి ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు చేసి నకిలి పత్రాలు సృష్టించారని అన్నారు. ఈవిషయంపై సత్వర న్యాయం చేయాలని కోరుతూ ఏలూరి నరసింహస్వామి వారసులు మచిలిపట్నంలోని రెవిన్యూ డివిజనల్ అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. కృతివెన్ను మండలం చినగొల్లపాలెం గ్రామంలో రెవిన్యూ అధికారులచే సర్వే చేయించి అసలు వారసులకు ఆస్తిని అనుభవించే హక్కు కల్పించాలని కోరారు.

బీసీలపై జగన్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలు : కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-గుడివాడ : తెలుగుదేశం పార్టీతోనే ఉన్న బీసీ వర్గాలపై,జగన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు చేపట్టారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ కాలనీలో ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ సభ్యుల అధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులతో కలసి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్ని మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టిన నాటి నుండి తీర ప్రాంతంలోని మన మత్స్యకార సోదరులందరూ టిడిపితోనే ఉన్నారన్నారు. బీసీల గురించి ఆలోచించే పార్టీ టిడిపి మాత్రమేన్నారు. టిడిపిలోని బీసీ నాయకత్వాన్ని అణిచివేయడానికి జగన్ రెడ్డి ప్రభుత్వం చేయని ప్రయత్నం అంటూ లేదన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే తప్పకుండా మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థికపరమైన వెసులుబాటు కల్పిస్తామన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించి ఎంతో పేరుగాంచిన గుడివాడను, నేడు పేకాట క్లబ్బులు, క్యాసినోలతో గుట్కా నాని అల్లరి పాలు చేశాడన్నారు. గుడివాడ గౌరవాన్ని కాపాడుకోవాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి వెనిగండ్ల రాముని గెలిపించాన్నారు. ఈ సమావేశంలో ఫిషర్ మెన్ సొసైటీ పెద్దలు, మత్స్యకార సంఘ పెద్దలు, పెద్ద సంఖ్యలో సంగీయులు పాల్గొన్నారు.

పింఛన్లకు డబ్బులు లేవు

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో బుధవారం సాయంత్రం మూడు గంటలకు ఆసరా పింఛన్ల పంపిణీ ప్రారంభించి ఐదు గంటలకల్లా సిబ్బంది డబ్బులు లేవని పింఛన్ పంపిణీ నిలిపివేశారు.ప్రభుత్వం ప్రతినెలా మొదటి తారీకు ఇవ్వాల్సిన ఆసరా పింఛను మూడో తారీకున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7:00 వరకు పంపిణీ చేస్తామని ప్రకటించారు. అయితే గొట్టుముక్కల లో మాత్రం సాయంత్రం మూడు గంటలకు మాత్రమే పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఉదయం 5:30 నుండి వృద్ధులు వికలాంగులు వితంతు వులు పింఛన్ కోసం గ్రామ సచివాలయం దగ్గర పడిగాపులు పడ్డారు.అయితే సిబ్బంది మాత్రం 200 మందికి సరిపడ నగదు మాత్రమే తీసుకువచ్చి ఐదు గంటలకు అనగా రెండు గంటలు మాత్రమే పంపిణీ చేసి నగదు లేదని పింఛన్దారులను తిప్పి పంపి వేశారు. ఎందరో వయోవృద్ధులు వికలాంగులు వితంతువులు నెలవారి పింఛన్ల మీద ఆధారపడి బతుకు జీవనం సాగిస్తున్నారు.వీరితో ప్రభుత్వమే గాక ప్రభుత్వ సిబ్బంది కూడా ఆటలాడు కుంటు న్నారు.ప్రభుత్వం ప్రకటించిన దానికి ఆచరణలో గ్రామస్థాయిలో జరుగుతున్న దానికి ఎటువంటి పొంతన ఉండటం లేదు సత్వరమే తనకు పింఛన్ అందజేయాలని పింఛన్దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ : గురువారం సా॥ 6:25

సహరి : శుక్రవారం ఉ॥ 4:42

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

కార్మికుల హక్కులను కాపాడే సీపీఐ అభ్యర్ధిని గెలిపించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేశంలో మతోన్మాద పాలన సాగిస్తున్న ప్రధాని మోదీ ప్రతినిధిగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థిని, రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న సీఎం జగన్ పార్టీ తరఫున బరిలో ఉన్న వైసీపీ అభ్యర్థిని ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. నిత్యం ప్రజలు, కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తున్న ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావును గెలిపించాలని కోరారు. సీపీఐ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఎన్నికల ప్రచారాన్ని బుధవారం ప్రారంభించారు. వస్త్రలతలో క్లాత్ ముఠా వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యాన కార్మికులతో సమావేశం నిర్వహించి ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఎన్నికలకు రెండు నెలల ముందు డబ్బు మూటలతో వచ్చేవారిని నమ్మి విలువైన ఓటు వేస్తే ఐదేళ్లు అల్లాడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. డబ్బులు ఖర్చు చేసి గెలిచినవారు ప్రజా సమస్యలను పట్టించుకోరని, స్థానికంగా అందుబాటులో ఉండరని తెలిపారు. కావట్టి కూలీల కోసం కూలి సంఘాలు, కార్మికుల కోసం కార్మిక సంఘాలు, పిల్లల కోసం బాలసంఘాలు, మహిళల కోసం మహిళా సంఘాల పెట్టి నిరంతరం ఆయా వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్న సీపీఐని గెలిపించాలని కోరారు. ముఖ్యంగా కాంగ్రెస్, సీపీఎం బలపరిచిన ఇండియా కూటమి తరఫున పోటీ చేస్తున్న సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు విద్యార్థి నాయకుడిగా, కార్మిక నాయకుడిగా, కార్పొరేటర్‌గా పశ్చిమ ప్రజలకు సుపరిచితులని, పక్షాన శాసన సభలో ప్రజల గొంతుకను వినిపించేందుకు ఆయనను గెలిపించాలన్నారు. జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరించి వేసిందని, యజమానులకు కార్మికులను కట్టుబానిసలను చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అయినా జగన్ ప్రభుత్వం కూడా కేంద్రంలోని మోదీ సర్కారు అడుగలకు మడుగులొత్తుతూ రాష్ట్రంలోని కార్మికుల జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చివేసిందన్నారు. మోదీ, జగన్ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రతి ఒక్క కార్మికుడు, వారి కుటుంబాలు తప్పకుండా ఇండియా కూటమికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వస్త్రలత క్లాత్ ముఠా వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షుడు, పెద్ద మేస్త్రీ చీపిళ్ల సత్యనారాయ, సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు, నగర అధ్యక్షులు కేఆర్.ఆంజనేయులు, సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, కొట్టు రమణారావు, నగర కార్యవర్గ సభ్యులు కంచర్ల నాగేశ్వరరావు, ప్రజానాట్య మండలి కోశాధికారి ఆర్.పిచ్చయ్య, బీసెంట్ రోడ్డు క్లాత్ ముఠా కార్యదర్శి తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణీకుల భద్రతకు ప్రాధాన్యత

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రయాణీకుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ విజయవాడ డివిజన్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 210 కి.మీ ట్రాక్ మెయింటెనెన్స్ చేసి రైలు పునరుద్ధరణను పూర్తి చేసింది ఇది గత 2 దశాబ్దాల్లో ఇప్పటి వరకు సాధించిన అత్యధిక ప్రగతి ఇదే అవుతుందని డిఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ తెలిపారు.ట్రాక్ మెయింటెనెన్స్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పాత వాటి స్థానంలో కొత్త స్లీపర్ పునరుద్ధరణ చేశామన్నారు. డివిజన్ పొడవునా 148 కి.మీ పొడవునా పాత/పాడైన కాంక్రీట్ స్లీపర్‌లను డివిజన్ పొడవునా కొత్త స్లీపర్‌లతో భర్తీ చేసింది.రైలు రెన్యూవల్ ద్వారా (టిఆర్ఆర్) అనేది రైలు నిర్వహణలో ఒక క్లిష్టమైన ప్రక్రియ, ఇది రైలు కార్యకలాపాలకు కనీస అంతరాయం కలిగించకుండా అరిగిపోయిన దెబ్బతిన్న పట్టాలను భర్తీ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది చెడిపోయిన పట్టాలను భర్తీ చేయడం ద్వారా భద్రతను పెంచుతుంది, ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది,ట్రాక్ సమగ్రతను నిర్వహించడం ద్వారా కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.స్లీపర్ రెన్యూవల్ ద్వారా ట్రాక్ స్టెబిలిటీ ,సేఫ్టీకి రాజీపడే క్షీణించిన స్లీపర్స్ వంటి సమస్యలను పరిష్కరిస్తుంది. కొత్త స్లీపర్‌లను వేయడం రైలు కార్యకలాపాల భద్రతను నిర్ధారించడంలో, ట్రాక్‌ల నాణ్యతకు ఎంతో సహాయపడుతుంది.కొత్తగా ప్రారంభించిన టిఆర్ఆర్(ట్రాక్ రిలేయింగ్ ట్రైన్),పిక్యూఆర్ఎస్(ప్లాసర్ క్విక్ రిలేయింగ్ సిస్టమ్) ట్రాక్ మిషన్ల సహాయంతో డివిజన్ అరుదైన ఘనతను సాధించింది.ప్రస్తుతం డివిజన్‌లో పాత పట్టాలను థ్రెడింగ్ చేయడానికి, పాత స్లీపర్‌లను తొలగించడానికి మరియు కొత్త ట్రాక్ టిఆర్ఆర్ స్లీపర్‌లను వేయడానికి 2 ట్రాక్ మిషన్‌లు ఉన్నాయి. రైల్వే బోర్డు ఆదేశాల మేరకు డివిజన్ రోలింగ్ కారిడార్ బ్లాక్ పనులను పూర్తి స్థాయిలో అమలు చేసింది. భద్రతకు ప్రాధాన్యతనిస్తూ , ట్రాఫిక్ బ్లాక్‌లను సద్వినియోగం చేసుకుంటూ ట్రాక్ ఆస్తులను బలోపేతం చేసింది,అవసరమైన షెడ్యూల్‌లో నిర్వహణ కార్యకలాపాలను నిర్వహించింది. రైలు పునరుద్ధరణ, స్లీపర్ పునరుద్ధరణ, బ్యాలస్ట్ కాంపాక్షన్, లెవలింగ్,డీప్ స్క్రీనింగ్ భద్రతా పరమితులను మెరుగుపరుస్తుంది రైల్ కమ్ స్లీపర్ రెన్యూవల్,డీప్ స్క్రీనింగ్ పనులు అత్యంత ప్రాధాన్యతగా గుర్తించామన్నారు.స్క్రీనింగ్, స్లీపర్ పునరుద్ధరణ పనులు భద్రత నుండి దీర్ఘకాలిక ఫలితాలు కలిగిఉంటాయి అన్నారు.ఈ సందర్భంగా సీనియర్ డిఈఎన్ వరుణ్‌బాబు వారి సిబ్బంది కృషిని డిఆర్ఎం అభినందించారు.

వేసవి దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాల పనివేళలల్లో మార్పు

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్) : ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనివేళలను ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పనిచేసేలా మార్పులు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాలోని ఆరు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలు ఈ నెల 4వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పనిచేస్తాయని.. మధ్యాహ్న భోజనం తర్వాత పిల్లలను ఇంటికి పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు మే 1 నుంచి 15వ తేదీ వరకు, అంగన్వాడీ సహాయకులకు మే 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వేసవి సెలవులు ప్రకటించారన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, సహాయ కులు అంగన్వాడీల ద్వారా లబ్ధిదారులకు సప్లిమెంటరీ న్యూట్రిషన్ పంపిణీలో అంతరాయం లేకుండా చూసేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. అవసరమైన మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను, తాగునీరు తదితరాలను అందుబాటులో ఉండేలా చూడాలని.. ఈ కార్యకలాపాలను జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారిణి జి.ఉమాదేవి పర్యవేక్షిస్తారని ఆయన ప్రకటనలో తెలిపారు.

ఐక్యవేదిక నాయకుల దాడిపై ఖండన

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండల అధ్యక్షుడు నల్లాని కిషోర్, నందిగామ మండల బాధ్యుడు నల్లాని నరసింహారావులపై స్థానిక ఎమ్మెల్యే అనుచరులు దాడి చేయటాన్ని ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మంచాల రామకృష్ణారెడ్డి బుధవారం తీవ్రంగా ఖండించారు. తమ ఐక్యవేదిక ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కార్యక్రమాలు నిర్వహణ చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాజధాని అంశాన్ని ప్రశ్నించినందుకు సాధారణ పౌరులపై రాజకీయ దురుద్దేశాలు ఆపాదిస్తూ దాడి చేయటం ఏమిటని నిలదీశారు.

ఎన్టీఆర్ జిల్లాలో సెక్షన్ 30

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్, మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ కాంతి రాణా టాటా తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి జూన్ 30వతేదీ వరకు మొత్తం 01 రోజులు పాటు ఈ సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఆ సమయంలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసనలు, ధర్నాలు చేయడానికి పోలీసు ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఈ నిబంధన అతిక్రమించిన వారి పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

రైల్వే కార్మికులు పని ఒత్తిడిని అధిగమించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్.): రైల్వే కార్మికులు తమ విధులలో నిత్యం ఎదుర్కొంటున్న ఒత్తిడిని అధిగమిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సౌత్ సెంట్రల్ రైల్వే ఎం ప్లాయీస్ సంఘ్ అసిసెంట్ జనరల్ సెక్రెటరి సత్యవాణి అన్నారు. బుధవారం నగర పర్యటనలో భాగంగా రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న సి అండ్ డబ్ల్యు కోచింగ్, వ్యాగన్ డిపోల్లో సంఘ్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సంధ్బంగా ఆమె మాట్లాడుతు మహిళా కార్మికులు తమ విధులను పూర్తి చేయాలంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు . విధులలోను, ఇంటిలోను ఎదురయ్యే సమస్యలను చిరునవ్వుతో ఎదుర్కోవాలని తెలిపారు. విధుల్లో ఉన్నవారు పని ఒత్తిడి నుండి రిలీఫ్ అవ్వడానికి తోటి వారితో చిరునవ్వుతో పలకరించుకావాలని సూచించారు. మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే, ఎంప్లాయీస్ సంఘ్ పరిష్కారానికి కృషి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా కార్మికుల నుండి గ్రీవెన్స్ సేకరించారు.. వీటన్నింటిని అధికారులో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి కర్నూలు. సుకుమార్ కార్యవర్గ సభ్యులు, ఫణిరాజ్ కుమార్, మణికుమార్, , మునికృష్ణ,ఆకుల హైమావతి, రాధిక సుప్రియ, టికెట్ చెకింగ్ బ్రాంచ్ కార్యదర్శి బాలాజి, తదితరులు పాల్గొన్నారు.

మణిపాల్‌లో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్'

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: మణిపాల్ హాస్పిటల్, విజయవాడ ఫైజర్ తో తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఆసుపత్రి నందు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సి ఓ ఈ)గా మరియు పెద్దలకు వ్యాక్సినేషన్ కోసం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసిందనీ హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు. ఈ భాగస్వామ్యం యొక్క ప్రాథమిక లక్ష్యం ముఖ్యంగా వైద్యులు రోగి సంరక్షణను మెరుగుపరచడం మరియు పెద్దల టీకా పట్ల అవగాహన కల్పించడం, తద్వారా వ్యాక్సిన్లో నివారించగల వ్యాధులను (విపిడీ స్) నిరోదించడానికి కోసం చురుకైన నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ, "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపన పెద్దలకు వ్యాక్సినేషన్ అవసరం గురించి తెలపటమే కాకుండా, పరివర్తనాత్మకమైన ఆరోగ్య సంరక్షణ %ఉ% వెల్స్ను మా నిబద్ధతను తెలియజేస్తుంది అని తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా, మేము రోగుల సంరక్షణకు అత్యుత్తమ విలువలను పెంపొందించడం మరియు పెద్దలకు వ్యాక్సినేషన్ ను సులువుగా అందించడానికి ఒక కేంద్రాన్ని నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్ తో ఫ్రజర్ భాగస్వామ్యం ఒక మైలురాయిని సూచిస్తుందనీ, దీనిని అడల్ట్ వ్యాక్సినేషన్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా స్థాపించిందన్నారు. ఈ చొరవ నివారణ చర్యల ద్వారా న్యుమోకాకల్ వ్యాధి వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంద న్నారు. సిఓ ఈ ప్రారంబోత్సవం తరువాత, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ డాక్టర్ లోకేష్ గుత్తాతో జరిగిన ప్యానెల్ చర్చలో నిపుణుల సూచనలతో పాటు చర్చకు నాయకత్వం వహించిన ఇంటర్నల్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ మినోజ్ కుమార్ వంటి సీనియర్ వైద్యులతో సైంటిఫిక్ సమ్మిట్ నిర్వహించారు. ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ఎన్ మురళీకృష్ణ, మెడికల్ ఆంకాలజీలో డాక్టర్ కృష్ణా రెడ్డి, నెఫ్రాలజీలో డాక్టర్ ఎవిఎస్ఎస్ఎన్ శ్రీధర్, జనరల్ మెడిసిన్ డాక్టర్ యు. హారిక. వృద్ధుల సమిష్టిపై దృష్టి సారించి కొమొర్బిడ్ రోగులలో ముందస్తు టీకా అవసరం న్యుమోకాకల్ టీకా కోసం రిస్క్ గ్రూపులకు ప్రాధాన్యత ఇవ్వడంపై ప్యానెల్ చర్చ వంటి అంశాలను సమావేశంలో చర్చించారు.

మాల మహానాడు రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడిగా జయరాజు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో దళిత బహుజనులకు అండగా ఉంటూ వారికి ఎటువంటి న్యాయ సహాయం ఉచితంగా చేయటానికి మాల మహానాడు(పివిరావు) తరుపున రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులుగా నగరానికి చెందిన న్యాయవాది కోట జయరాజును నియమిస్తున్నామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు నత్తా యోనారాజు తెలిపారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జయరాజుకు నియమాకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యోనారాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మాలలు అందరూ గత ఎన్నికల్లో వైఎస్ఆర్సిపికి ఓటు వేసి జగన్ సీఎం చేశారని రానున్న ఎన్నికల్లో కుడా మాలలందరూ ఏకమొత్తంగా వైఎస్ జగన్‌కు ఓటు వేసి సీఎం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.సామాజిక న్యాయం జరగాలన్నా, పేద బడుగు బలహీన వర్గాలు బతకాలంటే మళ్లీ జగన్ పాలనే రావాలన్నారు.బడుగు బలహీన వర్గాల కోసం మరలా సీఎం చేయాలన్నారు.రాష్ట్రంలో దాదాపు 12 వేల సచివాలయాలు నిర్మించి ప్రజలకు సేవ చేయటానికి 1 లక్ష 35 వేల ప్రభుత్వ ఉద్యోగాలు,2 లక్షల 50 వేల మంది వాలంటీర్లకు ఉద్యోగాలు ఇచ్చి వారితో 66 లక్షల మంది పేద బడుగు బలహీన వర్గాల వారికీ ముసలి అవ్వతాతలకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు 1వ తారీఖునే వారి ఇంటికి వచ్చి పెన్షన్లు అందజేసి ప్రజల వద్దకే పాలనని నిరూపించిన ఏకైక నాయకుడు జగన్ అన్నారు.చంద్రబాబు కుళ్ళు కుతంత్రాలతో వాలంటీర్స్‌ని పేదలకి అవ్వ తాతలకి పెన్షన్లు ఇవ్వకుండా నిమ్మగడ్డ రమేష్‌తో, ఈసీకి ఫిర్యాదు చేసి పెన్షన్ ఇవ్వకుండా ఆపిన ఘనత చంద్రబాబుదే అని అగ్రహం వ్యక్తం చేశారు.పెన్షన్ అలస్యం అవటంతో రాష్ట్రంలో కొంతమంది గుండెపోటుతో మరణించారన్నారు.ఇటువంటి దుర్మార్గమైన చర్యలు పాల్పడుతున్న చంద్రబాబు నిజస్వరూపాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు. రాష్ట్ర బడుగు బలహీన వర్గాలకు ప్రతి పేదవాడికి న్యాయం జరగాలి అంటే మరలా జగన్‌ను సీఎం చేసుకోక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు కోటా జయరాజు,సత్తెనపల్లి కిషోర్,బత్తుల దుర్గారావు పాల్గొన్నారు.

వలంటర్ల రాజీనామాలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : జగన్ చేసిన సంక్షేమ పాలన గురించి ప్రజలకు వివరించాలనే లక్ష్యంతో పెనుగంచిప్రోలు మండలం కు చెందిన 72 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా. చేశారు. పెనుగంచిప్రోలు మండలం లోని పెనుగంచిప్రోలు, ముండ్లపాడు,నవాబుపేట, కొనకంచి, అనీగండ్లపాడు. గ్రామాలకు సంబంధించిన వాలంటీర్లు స్వచ్ఛందంగా ఈ ఐదు సంవత్సరాలు జగనన్న చేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లో వివరించడానికి తమ వాలంటీర్ విధుల నుండి స్వచ్ఛందంగా 72 మంది వాలంటీర్లు ఈరోజు మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు లోని మండల అభివృద్ధి అధికారి.హర్షసాయి కి తమ రాజీనామాలను లిఖితపూర్వకంగా అందించారు.ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందించామని ఈరోజు చంద్రబాబు తన కుటిల మనస్తత్వంతో తమను విధుల నుంచి మరియు తమ క్లస్టర్ లోకి వెళ్లకుండా అసత్య ప్రచారాలు చేస్తున్నాడని దీనివలన మనస్థాపానికి గురయ్యామని వివరించారు. ఈరోజు నుండి జగనన్న విజయంలో స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, ఎంపీ కేశినేని శ్రీనివాస్ నాని, గెలుపులో కీలకపాత్ర పోషిస్తామని తెలిపారు.

గెలవలేక కార్యకర్తలపై దాడి

విశాలాంధ్ర-నందిగామ: నందిగామలో టిడిపి కార్యకర్తలపై వైసీపీ ఎమ్మెల్యే అనుచరులు దాడి చేయడంపై తెదేపా శ్రేణులు,నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్ గార్లతో కలసి నందిగామ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ కి ఫిర్యాదు పత్రం అందజేసిన ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షులు నెట్టెం రఘురాం, ఎన్డీయే కూటమి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిగామలో టిడిపి కార్యకర్తలపై వైసీపీ ఎమ్మెల్యే అనుచరులు దాడి చేయడం అమానుష ఘటన.ఎవరైతే దాడి చేశారో వాళ్లే హాస్పటల్ కి వెళ్లి మాపై దాడి చేశారంటూ సెక్షన్ 3 బనాయించాలని చూస్తున్నారు.దాడి చేసే సమయంలో వీడియోలు ఉన్నాయి. ఇవన్నీ పోలీసులకు వివరించాం.నందిగామలో శాంతి భద్రతలు పరిరక్షించాలి పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలి.ఎన్నికల సంఘం పరిధిలో అధికారులు పనిచేయాలి.కౌంటర్ కేసులు ఇచ్చి కేసును బ్యాలెన్స్ చేయాలని చూస్తున్నార నీ అన్నారు. ఎమ్మెల్యే రేపు ఎన్నికల్లో గెలవలేక ఎలాంటి సంఘటనలు చేస్తున్నారు.దాడి ఘటనపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలి.రాష్ట్రంలో ఐదు సంవత్సరాలు దుర్మార్గమైన పాలన కొనసాగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవాడ చేరుకున్న ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్

విశాలాంధ్ర-విజయవాడ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రిటైర్డు ఐఆర్ఎస్ అధికారి నీనా నిగమ్ ను ఈసీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక వ్యయ పరిశీలకులు (స్పెషల్ ఎక్స్ పెన్డిచర్ అబ్జర్వర్)గా ఇటీవల నియమించింది. మంగళవారం రాత్రి డిల్లీ నుంచి నగరానికి చేరుకున్న స్పెషల్ ఎక్స్‌పెన్డిచర్ అబ్జర్వర్ నీనా నిగమ్ ను నోవాటెల్ వద్ద జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ తదితరులు స్వాగతం పలికారు.

మృదంగ తయారీ లోయరాజు మృతి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : కర్ణాటక సంగీత వాద్య పరికరమైన మృదంగముల తయారీదారుడు లోయరాజు(85) బుధవారం సూర్యారావుపేట లోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. తండ్రి నుంచి వారసత్వంగా వస్తున్న మృదంగముల తయారీలను ఆయన విజయవాడలో ఏడు దశాబ్దాలకు పైబడి కొనసాగిస్తూ వస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల లోనూ అంతర్జాతీయ ఖ్యాతి గడించిన సుప్రసిద్ధ మృదంగ విద్వాంసులు అందరూ లోయరాజు వద్ద మృదంగముల తయారీ, బాగు చేయించుకొనటం చేసేవారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని ఆకాశవాణి కేంద్రములలోని మృదంగములను బాగు చేసేవారు. విదేశాలకు సైతం మృదంగాలను తయారుచేసి పంపించేవారు. తండ్రి తాతల నుంచి వచ్చిన ఆ మృదంగ తయారీ వారసత్వాన్ని లోయరాజు కుమారుడు భాస్కర్ హైదరాబాదులో కొనసాగిస్తూ స్థిరపడ్డాడు. లోయరాజు మృతికి నగరంలోని మృదంగ విద్వాంసులు దండమూడి సుమతి రామమోహనరావు, సద్గురు చరణ్, బివిఎస్ ప్రసాద్, అమ్ముల ఎస్ ప్రసాద్, ఎన్ ఎస్ కళ్యాణరామన్ తదితరులు లోయరాజు మృతదేహాన్ని చూసి నివాళులర్పించారు. నగరేతర మృదంగ విద్వాంసులు వి కమలాకరరావు తదితరులు సంతాపాన్ని తెలిపారు.

గంగూరులో మంత్రిజోగి వర్సెస్ బోడే

విశాలాంధ్ర- పెనమలూరు/ ఉయ్యూరు:- పెన్షన్ కోసం ఎండలో సచివాలయం కు వెళ్లి ఇంటికి వచ్చి వృద్ధురాలు వజ్రమ్మ (60) మృతి చెందటంపై అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు బహబహీకి దిగిన సంఘటన బుధవారం గంగూరు లో జరిగింది. మృతురాలిని పరామర్శించేందుకు వచ్చిన మంత్రి జోగి రమేష్, టీడీపీ నేత బోడే ప్రసాద్ లు ఒకేసారి రావడంతో చావుకు మీరే కారణమంటూ ఇరువురు శవం ముందే వాగ్వివాదం దిగారు. దీంతో అధికార, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు పరస్పరం నినాదాలు చేసుకున్నారు. పోలీసులు రంగప్రవేశం చేసి వివాదం ను సద్దుమణిగేలా చేశారు. బహిరంగంగా పెన్షన్ వార్ కు వైసీపీ, టీడీపీ నేతలు, దిగటంతో మృతురాలి కుటుంబ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. చనిపోయిన వారి వద్ద ఈ శవ రాజకీయాలేంటంటూ.. అటూ మంత్రి జోగి రమేష్, ఇటూ టీడీపీ నేత బోడే పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాసేపు గంగూరులో యుద్ధ వాతావరణం ఇరు పార్టీల మధ్య నెలకొనడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.

'సైబర్ క్రైమ్' పై అవగాహన

విశాలాంధ్ర - మైలవరం : లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యం లో మైలవరం పట్టణ పోలీస్ వారి సంయుక్త సహకారం తో 'సైబర్ క్రైమ్' అంశం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఏ.సి.పి, యస్.మురళి కృష్ణ, మైలవరం సి.ఐ. కె.కిషోర్ బాబు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జీవితాలను చిత్తు చేస్తున్నాయిని వాటి వలన విద్యార్థులు విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు అలాగే యువత ఆన్లైన్ యాప్ లకు దూరంగా ఉండి జీవితాన్ని కాపాడుకోవాలన్నారు,. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి సోషల్ మీడియా లో ఆక్టివ్ గా ఉంటూ ఎటువంటి సెక్యూరిటీ లేని యాప్స్ ని మొబైల్ లో ఉపయోగిస్తూ ఆన్లైన్ మోసాలకు గురిఅవుతున్నారు, తద్వారా ఆన్లైన్ మోసగాళ్లు మనల్ని బెదిరించి మన నుండి డబ్బులు వసూళ్లు చేస్తున్నారు, ఎక్కువగా యువత ఇంటర్నెట్, సోషల్ మీడియా లో ఫొటోస్ పెట్టడం వలన సైబర్ నేరగాళ్లు వాటిని ఉపయోగించుకొని వివిధ నేరాలను చేయడానికి పాలుపడుతున్నరని వారు విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె అప్పా రావు మాట్లాడుతూ యువత ఆన్లైన్ బెట్టింగ్స్ దూరంగా ఉండాలని మరియు ఇంటర్నెట్ కి వినియోగచటం వలన అనేక అనర్థాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి , డీన్స్, విభాగాధిపతులు, యస్.యస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివహరిప్రసాద్ ,వివిధ విభాగాల యన్.యస్.యస్ కో ఆర్డినేటర్లు, కళాశాల నుండి 1100 ఇంజనీరింగ్ విద్యార్థులు హాజరు అయ్యారని తెలిపారు.

CHANGE OF NAME

I, KORATI ABHINESH BABU (Old Name), **S/o. K. KOTESWARA RAO,** aged 43 years, residing at D.No. 20-1139, G.F.2, Maruthi Street, Road-3, Vineela Residency, Gowri Sankar Nagar, Penamaluru Mandal, Kanuru, Krishna Dist, Vijayawada-520007, A.P. I have Changed my name as **CHITTI BABU KORATI**(New Name), **S/o. K. KOTESWARA RAO,** Here-after my name is Known as **CHITTI BABU KORATI** (New Name), **S/o. K. KOTESWARA RAO** for all purposes.

బెస్పోక్ గృహోపకరణాల లైనప్‌ను పరిచయం చేసిన శాంసంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని ప్రముఖ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, ఏఐ సాంకేతికతతో నడిచే దాని బెస్పోక్ ఉపకరణాలను ఆవిష్కరించింది. కనెక్ట్ చేయబడిన, పర్యావరణ అనుకూల గృహాల రంగంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ ఏఐ-ఆధారిత గృహోపకరణాల ద్వారా, శామ్‌సంగ్ వేగంగా విస్తరిస్తున్న ప్రీమియం ఉపకరణాల విభాగంలో కస్టమర్ అంచనాలను అధిగమించడానికి ప్రయత్నిస్తుంది. అంతర్నిర్మిత వై-ఫై, అంతర్గత కెమెరాలు, అధునాతన ఏఐ చిప్‌లతో అమర్చబడి, బెస్పోక్ ఏఐని కలిగి ఉన్న శామ్‌సంగ్ యొక్క సరికొత్త ఉపకరణాలు అప్రయత్నంగా కనెక్ట్ అయ్యి అనుకూలమైన గృహ నిర్వహణను అందిస్తాయి. వినియోగదారులు తమ దైనందిన జీవితంలో సజావు ఏకీకరణ కోసం స్మార్ట్ థింగ్స్ అప్లికేషన్ ద్వారా నియంత్రణలను సులభంగా యాక్సెస్ చేయవచ్చని శామ్‌సంగ్ సౌత్ వెస్ట్ ఏషియా ప్రెసిడెంట్ అండ్ సీఈవో జెబి పార్క్ పేర్కొన్నారు.

టొయోటా కిర్లోస్కర్ మోటర్ నుంచి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో తమ బలమైన, పూర్తి శ్రేణి వైవిధ్యమైన ఎస్యూవీ లైనప్‌కు డైనమిక్ జోడింపుగా పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను టొయోటా కిర్లోస్కర్ మోటర్ విడుదల చేసింది. ఎ-ఎస్యూవీ విభాగంలోకి కంపెనీ రీఎంట్రీని గుర్తుచేస్తూ, పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్ ఆధునిక స్టైలింగ్, అత్యాధునిక ఫీచర్లు, సాంకేతికతలను కలిగి ఉంది. పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ 1.0లీ టర్బో, 1.2లీ పెట్రోల్, ఈ-సీఎన్జీ ఎంపికల్లో అందుబాటులో ఉంది. 1.0లీ టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌లో అందుబాటులో ఉంది. తద్వారా పవర్, పెర్ఫార్మెన్స్ ప్రాధాన్యతలు రెండింటికీ ప్రాధాన్యత ఇచ్చే కస్టమర్‌లకు వైవిధ్యమైన ఎంపికను అందిస్తుంది. 1.2లీ పెట్రోల్ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, ఇంటెలిజెంట్ గేర్ షిఫ్ట్ లో వస్తుంది, 1.2లీ ఈ-సీఎన్జీ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌లో లభిస్తుంది.

పేను నివారణపై అవగాహనకు మెడికర్ హెయిర్ హైజీన్ మిషన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విశ్వసనీయమైన పేల చికిత్స బ్రాండ్ మెడికర్, పిల్లలలో పేను సమస్యపై ఒక సమావేశాన్ని నిర్వహించింది. తమ హెయిర్ హైజీన్ మిషన్‌తో చర్చను నిర్వహించటంలో భాగంగా.. ఏపీ, తెలంగాణా రాష్ట్రాల్లోని పిల్లలకు సాధారణ లక్షణాలు, నివారణ చర్యలు, పేలను తొలగించడానికి సమర్థవంతమైన పద్ధతులపై అవగాహన కల్పిస్తోంది. సాంప్రదాయ పేను దువ్వెన పెద్ద పేలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని, చిన్న పేనులను వదిలివేస్తుందని మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్తి పేర్కొన్నారు. కొబ్బరి, వేపల 100 శాతం సహజ యాక్టివ్‌లతో పిల్లల కోసం తీర్చిదిద్దిన సురక్షితమైన మెడికర్ షాంపూతో కేవలం నాలుగు వారాల్లోనే పేను తొలగింపు సౌకర్యవంతంగా మారింది. హెయిర్ హైజీన్ మిషన్ ద్వారా, మెడికర్ 300 పాఠశాలలు, 3.5 లక్షల మందికి పైగా పిల్లలకు పేను సమస్యను ఎదుర్కోవడంలో అవసరమైన జ్ఞానం అందించింది. ఈ సెషన్‌లో కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ అమూల్య మైసూర్ పాల్గొని ప్రసంగించారు.

గ్లోబల్ ఫ్లేవర్‌ల స్ఫూర్తితో కేఎఫ్‌సీ అంతర్జాతీయ బర్గర్ ఫెస్ట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కేఎఫ్‌సీ ఇంటర్నేషనల్ బర్గర్ ఫెస్ట్ ఒకటి కాదు రెండు కాదు ఐదు విభిన్నమైన జింగర్ బర్గర్‌లను రూ.179 ధరలో అందిస్తోంది. అంతర్జాతీయ బర్గర్ ఫెస్ట్ గ్లోబల్ రుచులను ఆస్వాదించేందుకు కేఎఫ్‌సీ మీ పాస్‌పోర్ట్‌గా ఉండడంతో 'టేక్ ఏ బైట్, టేక్ ఏ ఫ్లైట్'కు సిద్ధంగా ఉండండి. స్పైసీ నుంచి క్లాసిక్, దాని నుంచి తందూరీ వరకు వివిధ రుచుల్లో కేఎఫ్‌సీ వివిధ రకాలైన జింగర్ బర్గర్‌లు గ్లోబల్ ఫ్లేవర్‌లను కలిగి ఉంటాయి. ఇంటర్నేషనల్ బర్గర్ ఫెస్ట్‌లో భాగంగా కేఎఫ్‌సి పనీర్ జింగర్‌ను పరిచయం చేస్తోంది.

ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం ఆర్టీసీ డిపో ప్రాంగణంలో బుధవారం ఆర్టీసీ డ్రైవర్లకు రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి గన్నవరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి పెద్దిరాజు అవగాహన కల్పించారు. వేగం వద్దు ప్రాణం ముద్దు అని ప్రతి ఒక్కరు గ్రహించాలని ఈ మధ్యకాలంలో జరిగిన ఎక్కువ ప్రమాదాలన్నీ కూడా ఎదుటివారి యొక్క నిర్లక్ష్య జాగ్రత్త అతివేగం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు ఆర్టీసీ డ్రైవర్ మాట్లాడుతూ ప్రజలు సురక్షిత ప్రాంతాలకు ప్రయాణం సాధనాలుగా ఉపయోగించే ఆర్టీసీ బస్సును నడిపే డ్రైవర్ పై ఎంతో బాధ్యత ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ పి శివాజీ గన్నవరం ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ రావు పోలీస్ సిబ్బంది ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు పాల్గొన్నారు

ఒకే గ్రామం నుండి ఇద్దరు ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమలోని ఒకే గ్రామం నుండి ఇద్దరు ఎం.ఎల్.ఎ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అందె శ్రీరామమూర్తి, పామర్రు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దోవారి ఏసుదాసు (డివై దాస్) లు పోటీ చేస్తున్నారు. వీరి ఇరువురరి స్వగ్రామం మండల పరిధిలోని వేకనూరు గ్రామం కావడం విశేషం. అధికార వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున అవనిగడ్డ సివారు బందలాయిచెరువుకు సంబంధించిన నలుగురు ఒకరు ఎం.పిగానూ, ముగ్గురు ఎం.ఎల్.ఎ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా డా॥ సింహాద్రి చంద్రశేఖరరావు, అవనిగడ్డ అసెంబ్లీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సింహాద్రి రమేష్‌బాబు, సత్తెనపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా అంబటి రాంబాబు, పొన్నూరు అసెంబ్లీ అభ్యర్థి గా అంబటి మురళి కృష్ణలు పోటీ చేస్తున్నారు. వీరి నలుగురి స్వగ్రామం అవనిగడ్డ సివారు బందలాయి చెరువు కావడం, వేకనూరు బందలాయి చెరువు గ్రామాలకు చెందిన ఆరుగురు అసెంబ్లీకి, పార్లమెంటుకు పోటీ పడేవారు జాతీయ పార్టీ కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీ అయిన వైయస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ పడుతున్నారు.

రామాలయంలో విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-పెడన : పెడన మండలం బల్లిపర్రు గ్రామంలో రామాలయం లో విగ్రహ ప్రతిష్టా మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ ఆలయాన్ని గ్రామస్తులు పునర్ నిర్మించారు. గ్రామానికి చెందిన ప్రముఖులు దాసరి వారు సమ్మెట వారి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ సీతారామ లక్ష్మణ విగ్రహాలతో పాటు గణపతి సాయిబాబా విగ్రహాలను కూడా ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణానికి భక్తులు సహకరించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు యజ్ఞ యాగాదులు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. టిడిపి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ తో పాటు జడ్పిటిసి అర్జా వెంకటనగేష్ మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ జనసేన నాయకులు దాసరి సత్యనారాయణ ఎస్ వీ బాబు అర్జెంపూడి సత్యనారాయణ గ్రామ సర్పంచి జోగి వెంకటరమణ సమ్మెట శివయ్య సమ్మెట ఫణిశేఖర్ ఉప సర్పంచ్ వాసన కుమారస్వామి (వీరబాబు) బావిరెడ్డి రవి జోగి రమేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- చంద్రబాబు, పవన్‌లకు పెన్షనర్ల ఉసురు తగులుతుంది
- వృద్ధులు, దివ్యాంగులను ఇబ్బంది పెట్టి ఏం సాధించారు
- ఎన్నికల సమయంలో డబ్బు సంచులతో వచ్చే పగటి వేషగాళ్లతో జాగ్రత్త
- సుజనా చౌదరి ధనరాజకీయాలు ఇక్కడ చెల్లవు
- వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆసిఫ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్‌లకు వృద్ధులు, దివ్యాంగుల ఉసురు కచ్చితంగా తగులుతుందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కేవలం జగనన్న ప్రభుత్వంపై కక్ష, వలంటీర్లు అంటే భయంతోనే కుట్రపన్ని తమ మనుషులతో ఈసీకి ఫిర్యాదు చేయించారని, దానివల్ల వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు వంటివారు తీవ్ర ఇబ్బందులు పడతారని తెలిసినా.. కేవలం తమ రాజకీయ స్వార్థంతో సుమారు 60లక్షల మంది అవ్వతాతలు, దివ్యాంగులు, కిడ్నీ తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను చంద్రబాబు అండ్ కో ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు. ఆయన బుధవారం 55వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ తాము ఏ ఇంటికి వెళ్లిన వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తమకు పింఛను వస్తుందా... రాదా.. అని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని చంద్రబాబు చేసిన కుట్రవల్ల ఎన్నికలు ముగిసేవరకు ఇటువంటి ఇబ్బందులు తప్పవని, జూన్ నెలలో మళ్లీ మన జగనన్న రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఎటువంటి ఇబ్బందీ లేకుండా పింఛన్లతోపాటు అన్ని సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకువచ్చి యథావిధిగా అందిస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో సుజనా చౌదరి వంటి పగటి వేషగాళ్లు డబ్బు మూటలతో వస్తుంటారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసమే చంద్రబాబు తన బినామీ అయిన సుజనా చౌదరిని కూటమి మాటున ఎన్నికల్లో పోటీకి దింపారని తెలిపారు. సుజనా చౌదరి ధనరాజకీయాలు ఇక్కడ చెల్లవని స్పష్టంచేశారు. ఎన్నికలు అయినపోయిన తర్వాత ఢిల్లీ, హైదరాబాద్ వెళ్లిపోయే సుజనా చౌదరి వంటివారిని ప్రజలు నమ్మబోరన్నారు. స్థానికంగా నిరంతరం అందుబాటులో ఉంటూ, పదవిలో ఉన్నా.. లేకపోయినా... నిరంతరం ప్రజలకు తనవంతు సేవలు అందిస్తున్నానని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆసిఫ్ కోరారు. ఐదేళ్లుగా అమలవుతున్న సంక్షేమ పథకాలు యథాతథంగా ప్రజల ఇంటి వద్దకే రావాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ గెలిస్తే గతం రెండు రోజులుగా వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు రెండు రోజులుగా పడుతున్న కష్టాలను ఐదేళ్లు అనుభవించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ శీరంశెట్టి పూర్ణచంద్రరావు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిరక్షకుడు చంద్రబాబు : కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- రాష్ట్ర ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలంటే టిడిపి జనసేన ,బిజెపి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి అభ్యర్థి నారా చంద్రబాబునాయుడి కె సాధ్యమని టిడిపి జనసేన ,బిజెపి కూటమి పెడన నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు .సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బాగంగా బుధవారం మండల పరిదిలోని పెందురు గ్రామ పంచాయితీలోని పలు గ్రామాలలో కాగిత కృష్ణప్రసాద్ గడపగడపకు తిరుగుతు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు.తాగు నీటి సమస్యని పట్టించుకోని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎలా గెలిపించుకుంటారని ఆయన విమర్శించారు. జనసేన ఓటు ట్రాన్స్ఫర్ విషయంలో అందరూ అన్నదమ్ముల కలిసి ఉంటామని కాగిత కృష్ణ ప్రసాద్ తెలియజేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పెడన నియోజకవర్గం లో జనసేన నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తూ ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు,మాజీ సర్పంచ్ బాబ్జి ,మాజీ ఎంపీటీసీ నాగ చంద్ర, మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా కోదండ రామ మందిర ప్రతిష్ఠ

విశాలాంధ్ర-అవనిగడ్డ : కోదండ రామ మందిరం ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆలయ నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 9 గంటల 16 నిమిషాలకు పాల్గొన బహుళ నవమి, ఉత్తరాషడ నక్షత్ర వృషభ లగ్నంలో అవనిగడ్డ 3 వ వార్డులోని నేరేళ్ళ పాలెంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామ మందిరంలో హనుమ, సీత, రామలక్ష్మణ, వినాయక విగ్రహాల వాయు ప్రతిష్ఠ మహోత్సవాన్ని బ్రహ్మశ్రీ క్రోవి పార్థసారథి శర్మ బ్రహ్మత్వంలో నిర్వహించారు. ఈ నెల 1 వ తేది సోమవారం ఉదయం నుండి విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి రెండవ రోజు మంగళవారం గో పూజతో ప్రారంభమై బుధవారం ఉదయం 6 గంటలకు గోపూజ, మండప పూజలు, సర్వదేవతా హోమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించి వాయు ప్రతిష్ఠ అనంతరం కళ్యాన్యాసం, పూర్ణాహుతి అనంతరం సీతారామ స్వామి వార్ల శాంతి కళ్యాణం వేదమంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించారు. అనంతరం 5 వేల మంది భక్తులకు స్వామి వారి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు పాల్గొని సీతారామ స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పంచాయితీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహక కమిటీ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రతి నెల రూ.8,333

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే ప్రతి మహిళకు నెలకు 8,333 రూపాయలు అందించనున్నట్లు అవనిగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందె శ్రీరామమూర్తి చెప్పారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపడితే 9 పథకాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో మద్దతు ధర, రైతు ఋణమాఫీ 2 లక్షల వరకు, ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు గ్యారింటీ, ఇళ్ళు లేని వారికి 5 లక్షలతో ఇంటి నిర్మాణం, కె.జి నుండి పి.జి వరకు ఉచిత విద్య, మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రం ద్వారా 2.25 లక్షల ఉద్యోగాలు, ఉపాధి హామీ కూలీ రోజుకు కనీసం 400 రూపాయలు, వృద్ధులకు, వితంతువులకు 4000 రూ॥ ఫెంక్షన్, వికలాంగులకు 6000 రూ॥ పెంక్షన్ అందచేయడం జరుగుతుందని ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళకు ప్రతి నెల 8333 రూ॥ అందించి ప్రతి సంవత్సరం లక్ష మంది మహిళలను మహాలక్ష్మీలను చేయడమే కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యం అన్నారు. వచ్చే నెల 13 వ తేదిన జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి

విశాలాంధ్ర-విజయవాడ: రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారం పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ. తప్పక పాటించాల్సిందేనని భారత ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మార్గదర్శకాలను పాటిస్తూ ప్రచారాలు నిర్వహించుకోవాలని జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. రాజకీయ పార్టీల ప్రచారానికి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల నుండి తీసుకోవాల్సిన ముందస్తు అనుమతులపై బుధవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో వినియోగించే ప్రచార వాహనాలకు హెలిప్యాడ్, హెలికాప్టర్, ఎల్ఈడీ, ఎయిర్ బెలూన్ వినియోగానికి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి నుండి అనుమతి తీసుకోవాలన్నారు. ఒక నియోజకవర్గ పరిధిలో బహిరంగ సభలు, ర్యాలీలు, తాత్కాలిక పార్టీ కార్యాలయాల ఏర్పాటు వాహనాలకు అనుమతి బహిరంగ సభలలో స్పీకర్లు బ్యారిగేట్స్ నిర్మాణంతో పాటు ఇంటింటి ప్రచారానికి, ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నుండి అనుమతులను తీసుకోవాలన్నారు. ఒకటికి పైగా నియోజకవర్గాలలో ప్రదర్శనలు, ర్యాలీలను నిర్వహించాల్సి వస్తే ఆయా రాజకీయ పార్టీలు పార్లమెంటరీ రిటర్నింగ్ ఎన్నికల అధికారి నుండి అనుమతి తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్ఓ వి. శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, సెక్షన్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, డీవీ కృష్ణ (సీపీఎం), వై.రామయ్య (టీడీపీ), సోమశఖర్, జి. సురేష్ (ఐఎన్‌సీ), కె.పరమేశ్వరరావు (ఆప్),ఎల్ శివరామ్ ప్రసాద్ (వైఎస్ఆర్‌సీపీ), పివి శ్రీహరి (బీజేపీ), ఎం.వినోద్ కుమార్ (బీఎస్‌పీ), తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు : కొడాలి నాని

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక 27వ వార్డులో బేతవోలులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పెన్షన్ నగదు అందలేదని పలువురు వృద్ధులు ఎమ్మెల్యే నాని వద్ద వాపోగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పెన్షన్ నగదు అందుతుందని, రెండు నెలలు ఆగితే వైసీపీ ప్రభుత్వంలో తిరిగి ఇంటి వద్దకే పెన్షన్ నగదు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటికి మంచి చేశామని, ప్రతి గ్రామానికి మంచి చేశామని.. ఆ మంచిని ప్రతి గడపకు వివరించి ఓట్లు అడుగుతున్నామన్నారు. అధికారం కోసం గుంపులుగా తోడేళ్లుగా జెండాలు జత కట్టి అబద్ధాలతో వస్తున్నా ప్రతిపక్ష కూటమికి ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, ఎంవి నారాయణరెడ్డి, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే పింఛన్ల పంపిణీ ఆగింది

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచన విధానంతోనే అవ్వతాతల ఫెంక్షన్ల పంపిణీ మూడు రోజుల పాటు ఆగిందని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఎం.ఎల్.ఎ సింహాద్రి బుధవారం కోర్టు సెంటర్ నుండి 8 వ వార్డు వరకు ఉన్న రహదారి ప్రక్కన గల షాపు యజమానులను ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశ్యంతో కులం, మతం, రాజకీయం చూడకుండా అందిస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన అనంతరం దేశ వ్యాప్తంగా కరోనా మహ్మరి రెండు సంవత్సరాల పాటు అతలాకుతం చేసిందని, ఆ సమయంలో కూడా సంక్షేమాన్ని ఆపకుండా అమలు చేసిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని, నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని విద్య, వైద్యం అందరికి అందేలా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యం అన్నారు. నారా చంద్రబాబు నాయుడు అవ్వతాతల ఫెంక్షన్లు నిలుపుదల చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి నిమ్మగడ్డ రమేష్ ద్వారా చెప్పించారని దీనితో ప్రతి నెల 1 వ తేది ఉదయాన్నే రాష్ట్ర ప్రభుత్వం అందించే ఫెంక్షన్ కానుక ఈ నెల ఆలస్యం కావడానికి చంద్రబాబే కారణం అన్నారు. అనంతరం సంతమార్కెట్‌లో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో వినూత్నంగా ప్రచారం నిర్వహించి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు డా॥ సింహాద్రి చంద్రశేఖర్, అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా నాకు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించి, అఖండ విజయం చేకూర్చాలని సింహాద్రి కోరారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, కొండవీటి కిషోర్, బుజ్జి, పోతురాజు లతో పాటు పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి కోసమే నీటి విడుదల

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : ఈ నెల 4వ తేది నుండి 14వ తేది వరకు గ్రామములలోని మంచినీటి చెరువులు నింపుటకు ప్రకాశం బ్యారేజి నుండి కాలువల ద్వారా త్రాగునీరు విడుదల చేయుట జరుగునని, కావున సదరు త్రాగునీరు సక్రమముగా మంచినీటి చెరువులు మాత్రమే నింపవలసినదిగా గుడ్లవల్లేరు తహసీల్దార్ సునీల్ కుమార్ అధికారులను ఆదేశించారు. అలాగే వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి విడుదల చేస్తున్న ఈ నీటిని ఎటువంటి చేపల మరియు రొయ్యల చెరువులు అక్రమముగా నీరు నింపకుండా తగుచర్యల నిమిత్తం ఈ క్రింది తెలిపిన ఉద్యోగులను గ్రామ స్థాయి కమిటీ సభ్యులుగా నియమించుట జరిగినది అని తహశీల్దారు సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ గ్రామ స్థాయి కమిటీలో సభ్యులుగా ఆయా గ్రామ రెవెన్యూ అధికారి,పంచాయితీ కార్యదర్శి, లస్కర్ / ఇరిగేషన్ అసిస్టెంట్,పోలీస్ కానిస్టేబుల్,అగ్రికల్చరల్ అసిస్టెంట్,గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ లను గ్రామ స్థాయి కమిటీలుగా ఏర్పాటు చెయ్యడం జరిగిందని తహసీల్దార్ సునీల్ కుమార్ అన్నారు. కావున పై తెలిపిన విధముగా గ్రామ స్థాయి కమిటీ సభ్యులు అందరూ ప్రతి రోజు మీ మీ యొక్క గ్రామమును సందర్శించి కాలువల ద్వారా వచ్చు త్రాగునీరు మంచినీటి చెరువులు నింపుకొనుటకుటకు కాకుండా అక్రమముగా వేరే ఇతర చేరువలను నింపుటకుగాను, త్రాగునీరు కొరకు తరలించన యెడల సంబందిత చేపల చెరువుల రైతులపై క్రిమినల్ చర్యలు తీసుకొనబడని గ్రామస్తులకు తెలియజేయగలరని మరియు రైతులందరికి కాలువల ద్వారా వచ్చు నీరు త్రాగునీరని మంచినీటి చెరువులు నింపుకొనుటకుగాను మాత్రమే విడుదల చేసియున్నారని,, కావున రైతులందరూ సహకరించవలసినదిగా కోరడమైనది అని ఆయన తెలిపారు.

ఘనంగా దేవాలయాల ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-వత్సవాయి: మండలంలోని పెంటేల వారి గూడెం గ్రామంలో బుధవారం నాడు శ్రీ కోదండ రామాలయం,దాసాంజనేయ స్వామి వారి దేవాలయం మరియు అమ్మవారి దేవాలయాలప్రతిష్ట మహెూత్సవానికి భారీ స్థాయిలో భక్తులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ఏర్పాటు

శ్రీ కోదండ రామాలయం దాసాం జనేయ స్వామి మరియు అమ్మవారి దేవాలయ ప్రతిష్ట మహెూత్సవ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టారు... గత ఐదు రోజుల కాలంగా ఆలయాల ప్రతిష్ట మహెూత్సవాలను పురస్కరించుకొని పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు... గుడి ప్రతిష్టను పురస్కరించుకొని ఆడబిడ్డలు.. ఆడపడుచులు .. బంధుమిత్రులతో... గ్రామం అంతా కూడా అశేష జనవాహినిగా అత్యంత భక్తి శ్రద్ధలతో దేవాలయాలను సందర్శించుకుని పొంగల్లు నైవేద్యాలను దేవతఆలయాలకు సమర్పించుకొని గానా బజానాలతో... దైవ కీర్తనలతో గ్రామమంత శోభాయమానంగా భక్తులతో సంతరించుకుంది...

పటిష్ట భద్రత

ముందస్తుగా స్థానిక ఎస్సై అభిమన్యు భద్రత సిబ్బందిని ఏర్పాటు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉన్నాయి. సాయి వైష్ణవి ఫెర్టిలైజర్స్ వారి ఆధ్వర్యంలో బాలు వీర బ్రహ్మం నాగమణి దంపతులు స్వచ్ఛందంగా గుడి ప్రతిష్ట మహెూత్సవానికి విచ్చేసిన సుమారు 5000 మంది భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.